తీరనున్న దశాబ్దాల కష్టాలు

- మహబూబ్‌పేట–బాపనగూడెం గ్రామాల మధ్య బీటీరోడ్డు నిర్మాణానికి రూ. 3.60 కోట్లు మంజూరు
- హర్షం వ్యక్తం చేస్తున్న రెండు గ్రామాల ప్రజలు


మహబూబ్‌పేట - బాపనగూడెం గ్రామాల మధ్య ఉన్న మట్టి రోడ్డు

యాదగిరిగుట్ట రూరల్: దశాబ్దాల కాలంగా బీటీ రోడ్డు కోసం నిరీక్షించిన మండలంలోని మహబూబ్‌పేట, బాపనగూడెం గ్రామాల ప్రజల కల నెరవేరనుంది. మండలంలోని మహబూబ్‌పేట–బాపనగూడెం గ్రామాల మధ్య గతంలో ఎప్పుడో మట్టి రోడ్డు వేశారు. ఈ రోడ్డుగుండా మోటకొండూర్ మండలం నుంచి ఆలేరు ప్రాంతానికి వెళ్లే ప్రయాణికులు ఈ రోడ్డు గుండానే రాకపోకలు సాగిస్తారు. ప్రస్తుతం ఈ రోడ్డంతా గుంతలమయంగా మారింది. కనీసం ఆటోలు, ద్విచక్ర వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. వర్షాకాలంలో బురదమయంగా మారి రాకపోకలు సాగించడానికి వీలు లేకుండా ఉంటుంది. రాత్రి సమయాల్లో రైతులు తమ వ్యవసాయ బావుల వద్దకు వెళ్లేటప్పుడు అనేక అవస్థలు పడుతున్నారు.

ఈ క్రమంలో రెండు గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దశాబ్దాలుగా మట్టి రోడ్డుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు, రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రూ.3.60 కోట్లు మంజూరు

మహబూబ్‌పేట నుంచి బాపనగూడెం గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి పీఆర్‌ఆర్ నుంచి రూ. 3.60 కోట్ల నిధులను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో 4 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు. ఈ నిధులతో రోడ్డు వేయడానికి త్వరలోనే టెండర్లను ఆహ్వానించనున్నట్లు అధికారులు తెలిపారు.

నిధులు మంజూరు చేయడం హర్షణీయం



మట్టి రోడ్డును బీటీగా మార్చడానికి నిధులు మంజూరు చేయడం హర్షణీయం. దశాబ్దాల కాలంగా మట్టిరోడ్డుతో ఇబ్బందులు పడుతున్నాం. రాత్రివేళల్లో రోడ్డుపై ఉన్న గుంతలు కనబడక ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షాకాలంలో రోడ్డంతా బురదమయంగా మారి నడవడానికే వీలుకాకుండా ఉంటుంది. బీటీ రోడ్డు పూర్తయితే ఆలేరు మండల కేంద్రానికి వెళ్లడానికి ఇబ్బందులు ఉండవు.

– కసాగు సిద్దులు, మహబూబ్‌పేట

ఇబ్బందులు తొలగనున్నాయి



మహబూబ్‌పేట–బాపనగూడెం గ్రామాల మధ్య బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే మట్టిరోడ్డుతో పడుతున్న ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ రోడ్డు నిర్మాణంతో రెండు గ్రామాలకే కాకుండా మోటకొండూర్ మండలం నుంచి వచ్చే ప్రయాణికులకు కూడా ఉపయోగకరంగా ఉంటుంది. బీటీ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ప్రభుత్వ విప్ సునీతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

– ఆరె స్వరూప, సర్పంచ్, మహబూబ్‌పేట

క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : మండల పరిధిలోని దండుమల్కాపురం గ్రామంలో ఆదివారం అంబేడ్కర్ యువజన సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సుక్క రవీందర్, ప్రధానకార్యదర్శిగా సంగెం నర్సింహ, ఉపాధ్యక్షుడిగా ఊదరి మహేందర్, సహాయకార్యదర్శిగా చిట్టంపల్లి వంశీ, కోశాధికారిగా దొడి శివకుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిట్టంపల్లి శ్రీనివాస్‌రావు, మీసాల నర్సింహ్మ, చిట్టంపల్లి జంగయ్య, పల్లె భూపాల్, దుబ్బ శ్రీనివాస్, లింగస్వామి, శ్రీకాంత్ రవితేజ, నర్సింగ్, జంగయ్య, చంద్రశేఖర్, రమేష్ పాల్గొన్నారు.

అంబేడ్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా లింగం

రాజాపేట : మండల కేంద్రంలోని అంబేడ్కర్ నగర్ యువజన సంఘం కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కూతురు లింగం, ఉపాధ్యక్షుడిగా కొత్త కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీరాములు ప్రశాంత్, కోశాధికారిగా మల్యాల భరత్, కార్యదర్శి గండ్డం కృష్ణ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎర్రగోకుల కృష్ణ, చింతల కోటయ్య, కృష్ణ, లక్ష్మయ్య, హనుమంతు, శ్రీను, సత్తయ్య, వినోద్, సురేష్ పాల్గొన్నారు.

101యూత్ కమిటీ..

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని 101 యూత్ అసోసియేషన్ నూతన కమిటీని ఆదివారం స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయం ఆవరణలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వంగూరి బాలకృష్ణ, గౌరవ అధ్యక్షుడిగా చేరాల సుధీర్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా దొడ్డమోని నరేశ్‌యాదవ్, ప్రధానకార్యదర్శిగా వంగూరి సతీష్, కోశాధికారిగా వంగూరి శివశంకర్, సహాయకార్యదర్శిగా చేరాల లింగస్వామి, క్రీడల కార్యదర్శిగా దొడ్డమోని దినేశ్, సాంస్కృతిక కార్యదర్శులుగా ఉదయ్‌కుమార్, బాలమైసి నవీన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు వంగూరి క్రాంతికుమార్, కట్కూరి లింగస్వామి, నవీన్, కిరణ్‌కుమార్, శ్రీకాంత్, రాము, విక్రమ్, రాజ్‌కుమార్, శివ, అనిల్, రాజేశ్, ప్రవీణ్, పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

చౌటుప్పల్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్ అన్నారు. మేరి మట్టి –మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు ఊడుగు వెంకటేశం, దాసోజు భిక్షమాచారి, పీఎల్‌ఎన్‌రావు, కాసుల వెంకటేశం, పిల్ల బుచ్చయ్య, పర్నె అంజిరెడ్డి, నర్సింహ పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం

యాదగిరిగుట్ట రూరల్: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మండలంలోని దాతర్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఆయన సమక్షంలో బీజేపీలో చేరారు. అనంతరం యువకులకు క్రికెట్ కిట్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కళ్లెం శ్రీనివాస్ గౌడ్, జిల్లా కోశాధికారి కాదూరి అచ్చయ్య, శక్తి కేంద్రం ఇన్‌చార్జ్‌లు అజ్మీరా, కిషన్ నాయక్, గజం సంతోష్, దొమ్మాట రాజు, కూరెళ్ల బాలాచారి, బత్తిని బాలరాజు, రత్నమ్మ, కాగా శ్రీకాంత్, భరత్, నవీన్, రాము, బాలరాజు, క్రాంతి, మనీ, విజయ్, వేణు, రాజు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆత్మకూరు(ఎం): మండలంలోని పారుపల్లి గ్రామానికి చెందని బొడ్డు మహేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 45వేలు, సారగండ్లగూడెం గ్రామానికి చెందిన సారగండ్ల నర్సయ్యకు మంజూరైన రూ.37,500ల చెక్కులను ఆదివారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ అందచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లగ్గాని రమేష్ గౌడ్, కోరె భిక్షపతి, నాయకులు పంజాల వెంకటేష్, లగ్గాని రంగయ్య, సుంకరి పరుశరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తాం


మాట్లాడుతున్న అతహర్

భువనగిరిటౌన్: ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం పనులు పూర్తి చేయకపోతే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తామని వైఎస్ ఆర్ తెలంగాణ పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అతహర్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదనాన్ని సందర్శించారు. క్రీడాకారులు, వాకర్స్‌తో కలిసి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చిన్నం కృష్ణ, రాజు, వాహేద్, రాకేష్, అసద్, నేహాల్, సయూఫ్ పాల్గొన్నారు.

గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు

తుర్కపల్లి: మండలంలోని దయ్యాబండ తండా, మంచిరోనిమామిళ్ల గ్రామాల్లో ఆదివారం జరిగిన దుర్గమ్మ పండుగ వేడుకల్లో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ బీకూనాయక్, ఎంపీపీ భూక్య సుశీలరవీందర్ నాయక్, నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహరెడ్డి, సర్పంచ్ మాడోత్ లలితశ్రీనివాస్, ఉపసరప్పంచ్ మహేశ్వర్‌రెడ్డి, మహేందర్, నరేందర్‌నాయక్, అంజనేయులు పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న బాలరాజు

ఆలేరురూరల్ : ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలేరు సీహెచ్‌సీ సెంటర్‌ను వంద పడకల ఆస్పత్రిగా మార్చాలని, గుట్టలో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కాలేజ్‌ని ఆలేరుకు మార్చాలని డిమాండ్ చేశారు. కొలనుపాక వాగుపై హైలెవల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్, చెక్క వెంకటేష్, మోరిగాడి చంద్రశేఖర్, పాల్, రమేష్, విష్ణవ్, నాగరాజు, నవీన్, లక్ష్మి, పరుశరాములు, సత్యరాజయ్య, అశోక్, కిష్టయ్య, రాజు, సురేష్, యాదగిరి, లక్ష్మీనారాయణ, బాలరాజు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి


క్రికెట్, వాలీబాల్ కిట్లు అందజేస్తున్న కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి

చౌటుప్పల్ : యువత క్రీడల్లో రాణించాలని బీఆర్‌ఎస్ నాయకుడు కూసుకుంట్ల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం, తాళ్లసింగారం, లింగోజిగూడెం గ్రామాల్లోని యువతకు ఆదివారం క్రికెట్, వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్ మోజులో పడి యువత ప్రస్తుతం క్రీడలకు దూరంగా ఉంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మీస్వామి, బండమీది మల్లేష్, నాయకులు తొర్పునూరి నర్సింహ్మ, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, భీమిడి రాంరెడ్డి, సుర్కంటి నవీన్‌రెడ్డి, వల్లందాసు సతీష్, బొంగు నగేష్, మల్లేషం, రఘు, గణేష్, వెంకటేశం పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


కార్మికులకు యూనిఫాం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

చౌటుప్పల్ : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మార్కెట్ యార్డులోని హమాలీ, ఇతర కార్మికులకు ఆదివారం యూనిఫాంలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ సెక్రటరీ ఎండి.ఫసియొద్దీన్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజలకు ఆహ్లాదాన్ని అందించాలి

చౌటుప్పల్: ఎగ్జిబిషన్ ద్వారా ప్రజలకు ఆహ్లాదాన్ని అందించాలని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని బస్ స్టేషన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాజ్‌మహల్ ఎగ్జిబిషన్‌ను ఆదివారం ఆయన ప్రారంభించి వివిధ స్టాళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎండీ బాబాషరీఫ్, కొరగోని లింగస్వామి, ఢిల్లీ మాధవరెడ్డి, వీరమళ్ల వెంకటేష్ పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


రాజాపేట : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలకు చెందిన 2001–02 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన ఎం. అశోక్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎండీ అలీషరీఫ్‌లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిల్వేరు బాలనర్సింహ, రావిరాల సత్యనారాయణ, పెద్దల బాబు, భోగ భానుప్రకాశ్, కోట మధన్‌మోహన్‌రెడ్డి, సిర్పంగి వెంకటేశ్, సాయికిరణ్, కాసుల బాలరాజు, నవీన్, పాండు, రాజు, ప్రేమ్‌కుమార్, సలీం, అక్బర్, మహేశ్, లింగస్వామి, ప్రకాశ్, సుధాకర్,రాంకుమార్, అర్జున్, భాస్కర్, జనార్దన్, యాదగిరి, బస్వయ్య, గణేశ్, వెంకటేశ్, సతీష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మండల కేంద్రంలోని హరివిద్యాలయానికి చెందిన 2005–2006బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకుని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనాటి ఉపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, ఆంజనేయులును ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అన్నందాస్ వెంకటేష్, దూడల లోకేష్, ఇక్కిరి నరేష్, బోయపల్లి నరేష్, మూడ శ్రీను, డేవిడ్ గణేష్, అశోక్, వేముల వెంకన్న, మద్ది మల్లేష్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని ఉన్నత పాఠశాల 2003–2004 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురువులు రాపోలు రామచంద్రారెడ్డి, బల్ల బద్రినారాయణ, దామోదర్, మహేందర్‌రెడ్డి, ఎంబీ గౌస్, ప్రభాకరాచారి పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


భూదాన్‌పోచంపల్లి : పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం


యాదగిరిగుట్ట రూరల్ : వాటర్‌క్యాన్లు పంపిణీ చేస్తున్న బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట రూరల్: కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని చిన్నకందురూరు గ్రామంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్‌ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు నమిలె రాంచందర్, నితీష్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

బొమ్మలరామారం : గిరిజన తండాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారించడంలో ప్రభుత్వం విఫలమైందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని లక్ష్మీతండాలో పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె నిద్రతో ప్రభుత్వం కళ్లు తెరిపిస్తామన్నారు. కేసీఆర్ మరో సారి ప్రజలను నట్టేటా ముంచేందుకు మోస పూరిత హామీలు ఇస్తున్నారన్నారు. అనంతరం గిరిజనులతో కలసి సహపక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మల్లేష్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధనావత్ సునీత రవీందర్ నాయక్, నాయకులు మోకు మధుసూధన్ రెడ్డి, రామిడి జంగారెడ్డి, ఎంపీటీసీలు హేమంత్ రెడ్డి, శ్రీహరి నాయక్,ఈదమ్మ , ఆగం రెడ్డి, యావపూర్ రాజు నాయక్, శ్రీకాంత్, నందు గౌడ్, నర్సింహ నాయక్, బల్‌రామ్ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఆత్మకూరు(ఎం):బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనువాస్, సూదగాని హరిశంకర్ గౌడ్, వట్టిపెల్లి శ్రీనువాస్ గౌడ్ అన్నారు. ఆదివారం మండలంలోని పల్లెర్ల, కప్రాయపల్లిలో బీజేపీ శక్తి కేంద్రాల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రధాని నరేంద్రమోదీ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారన్నారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి నాయకులు బొట్టు అబ్బయ్య, బొట్టు కృష్ణయ్య, నాతి భిక్షపతి, కొల్లోజు శోభన్‌బాబు, గుర్రం చైతన్య, సోలిపురం నర్సింహరెడ్డి పరుశరాములు, లోడి మణికాంత్, గాదెగాని కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని చందుపట్ల గ్రామానికి చెందిన కల్లెపల్లి సత్తమ్మ(65) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. పీఏసీఎస్ డివిడెండ్ ఫండ్ నుంచి మృతురాలి కుటుంబానికి సంఘం చైర్మన్ మందడి లక్ష్మీనర్సింహ రెడ్డి రూ. 30 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు బల్గూరి మధుసూదన్‌రెడ్డి, సుబ్బూరు మహేందర్, సిబ్బంది నర్సింహ, నాగరాజు పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన యువకుడు గుబ్బ నవీన్ ఇటీవల మృతి చెందాడు. ఆ మాసాన్‌పల్లి గ్రామ సభ్యులు సమకూర్చిన రూ.20, 500లను ఆదివారం మృతిడి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పంగ శ్రీధర్‌రెడ్డి, రవికుమార్, చంద్రగిరి అయిలయ్య, ఎర్ర వెంకన్న, కిష్టయ్య, శివకుమార్, ఎల్లయ్య, ఉప్పలయ్య, రాములు, శ్రీను, లగ్గాని నవీన్, పాలడుగు దేవా, మహంకాళి నరేష్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలకేంద్రం ఆవాస గ్రామం మల్లెపల్లికి చెందిన సాదుల వెంకటేశం ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. మృతుడి కుమారుడు మత్స్యగిరి స్నేహితులు రూ. 42,500ల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో దొంతరబోయిన నరేష్,యార సత్యనారాయణ, బుంగపట్ల అశోక్ ,బంగపట్ల మహేష్,లింగస్వామి, సముద్రాల నవీన్, సింగారం భాస్కర్, మాల్గ మణి , రాజు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

బొమ్మలరామారం : యువత క్రీడల్లో రాణించాలని సర్పంచ్ వడ్లకొండ అరుణ ఆనంద్ అన్నారు. మండలంలోని మైలారం గ్రామంలో ఆదివారం వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మచ్చ తిరుపతి గౌడ్, ఆరే కృష్ణ రమణమ్మ, షబాన చాంద్‌పాష, ఆర్గనైజర్ కనకరాజు, మహిపాల్‌రెడ్డి, చాంద్ పాష తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలి

చౌటుప్పల్ : వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు. నూతనంగా అధ్యక్షుడిగా ఆయనను ఆదివారం మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు కలిసి పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి రవీందర్, డీసీసీ మాజీ కార్యదర్శి నల్ల నరేందర్‌రెడ్డి, ఓబీసీ మండల మాజీ అధ్యక్షుడు ఏసు పాల్గొన్నారు.

అండెం సంజీవరెడ్డికి సన్మానం

మోత్కూరు : కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికైన అండెం సంజీవరెడ్డిని ఆదివారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మండలానికి చెందిన ఆ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించారు. సన్మానించిన వారిలో నాయకులు బీసు మల్లికార్జున్, బీసు భాషా, మెట్టు దయాకర్‌రెడ్డి, బొట్టు అయిలయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామ పరిధిలోని మొత్రివానికుంట తండాకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు బర్మావత్ శ్రీకాంత్, గుగులోత్ మహిపాల్‌నాయక్, కుమార్, శంకర్, నరేశ్, సుధాకర్, రమేశ్, శ్రీహరి, నందనాయక్, మక్త నాయక్, నవీన్ ఆదివారం హైదరాబాద్‌లో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, ఉపసర్పంచ్ ఉడుతల సాయిరాం, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చింతల శ్రీశైలం, గ్రామశాఖ అధ్యక్షుడు పానుగంటి లింగస్వామి, పి.యాదగిరి, బద్దం రాజేశ్వర్, ఎం. లింగస్వామి, దొడ్డి సుధాకర్, వంగేటి జంగారెడ్డి, శివ, అనిల్‌కుమార్, వంశీ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బోనాల వేడుకలు


గుండాల : బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు


బీబీనగర్ : రహీమ్‌ఖాన్‌గూడెంలో..


అడ్డగూడూరు : బోనాలు ఎత్తుకుని వస్తున్న మహిళలు

గుండాల : మండలంలోని రామారం, గుండాల, నూనెగూడెం గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు బోనాలను సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు. రైతులు ఎడ్ల బండ్లను, ట్రాక్టర్లను అలంకరించి గ్రామ దేవతల చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, తూనం రమేష్, చిందం వరలక్ష్మి, బబ్బూరి గాయత్రి పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని బ్రహ్మణపల్లి, చిన్నరావులపల్లి, భట్టుగూడెం, లక్ష్మీదేవిగూడెం, పడమటిసోమారం, రహీమ్‌ఖాన్‌గూడెం, పాల్వాయిగూడెం గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామ దేవతలకు మహిళలు బోనాలను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముత్యాలమ్మ, బీరప్ప, మారమ్మ ఎల్లమ్మ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

పాడి రైతుల సంక్షేమమే ధ్యేయం


పాలక్యాన్లు పంపిణీ చేస్తున్న నార్మాక్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి

రామన్నపేట : పాడి రైతుల సంక్షేమమే ధ్యేయమని నార్మాక్ డైరెక్టర్ మందడి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జనంపల్లి పాడి రైతులకు తన స్వంత డబ్బులతో కొనుగోలు చేసిన పాలక్యాన్లను పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రేఖ యాదయ్య, ఎంపీటీసీ వేమవరపు సుధీర్‌బాబు, పాల సంఘం చైర్మన్లు బండ పులేందర్‌రెడ్డి, జంగిలి నర్సింహ, మల్లేశం, బండ దామోదర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, గోగు వెంకటేశం, నర్సింహ, మల్లేశం, యాదయ్య, చిన్ననర్సింహ, గోగు శ్రీశైలం, సత్తయ్య, రాములు, సైదులు, రవీందర్‌రెడ్డి, వంగాల ఎల్లయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

మొక్కల పంపిణీ

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామంలో ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున ఆదివారం ఫీల్డ్ అసిస్టెంట్ పాలడుగు యాదయ్య పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కె.సోమయ్య, అశోక్, గాలయ్య పాల్గొన్నారు.

గృహలక్ష్మి వెరిఫికేషన్ ప్రక్రియ ప్రారంభం

యాదగిరిగుట్ట రూరల్: గృహలక్ష్మి పథకం దరఖాస్తుదారుల వెరిఫికేషన్ ప్రక్రియ ఆదివారం యాదగిరిగుట్ట మండల వ్యాప్తంగా ప్రారంభమైంది. మండలంలోని 23 గ్రామాలకు 1214 దరఖాస్తులు వచ్చాయని రెవెన్యూ అధికారులు తెలిపారు.

ఆత్మకూరు(ఎం): మండలవ్యాప్తంగా సోమవారం నుంచి గృహలక్ష్మి పథకం దరఖాస్తుల పరిశీలన చేపట్టనున్నట్లు సీనియర్ అసిస్టెంట్ పాండు తెలిపారు. ఆదివారం గృహలక్ష్మి దరఖాస్తులను కోసం పంచాయతి కార్యదర్శులకు అందజేశారు. మొత్తం 1365 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

బీబీనగర్: గృహలక్ష్మి పథకం దరఖాస్తుల పరిశీలనపై ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు దరఖాస్తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సోమేశ్వర్, ఆర్‌ఐ వెంకటరెడ్డి, ఇన్‌చార్జి ఎంపీఓ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

భువనగిరి : భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ దోనకొండ వనిత ఆధ్వర్యంలో సుమారు 30 మంది మహిళలు ఆదివారం బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆయన ఆహ్వానించారు.

నిధులు మంజూరు చేయడం హర్షణీయం

తుర్కపల్లి: మండలానికి రూ.45లక్షల సీడీపీ నిధులు మంజూరు చేయడం హర్షణీయమని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారంతో నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ భీకునాయక్, పీఏసీఎస్ చైర్మన్ నర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ ముత్యాలు, సర్పంచ్ మల్లప్ప, మండల కోఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, తలారి శ్రీనివాస్, మోతీరాం, శ్రీశైలం, భూక్య రవీందర్‌నాయక్, సత్తయ్య, భాస్కర్ నాయక్, హరినాయక్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి రూ.81లక్షలు

ఆలేరురూరల్: మండలంలోని ఆయా గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం రూ.81లక్షలు ఎమ్మెల్యే గొంగిడి సునీత మంజూరు చేస్తున్నట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కొలనుపాక గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచులు ఆరుట్ల లక్ష్మీప్రసాద్‌రెడ్డి, ఏసిరెడ్డి మహేందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ అనసూయ, వడ్ల శోభన్‌బాబు, రచ్చ రాంనర్సయ్య, రాములు, పాండరి, గాజుల వెంకటేష్, భానుచందర్, ఆంజనేయులు, పాల్గొన్నారు.

వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలి

వలిగొండ : వేములకొండ గ్రామాన్ని మండలం చేయాలని అఖిలపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్ష ఆదివారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఏడాది కాలంగా దీక్ష చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అఖిలపక్ష నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కల్యాణమహోత్సవం

రాజాపేట : మండల కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి (మఠం) దేవాలయంలో ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం దాతల సహకారంతో అన్నదానం నిర్వహించారు. నేస్తం ఫ్రెండ్స్‌యూత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో రామేశ్వర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ ప్రభుత్వం మాదిరిగా పోస్టులు క్రియేట్ చేయాలి

భువనగిరి : ఏపీ ప్రభుత్వం మాదిరిగా ఎంఈఓ–1, ఎంఈఓ–2 పోస్టులు క్రియేట్ చేయాలని కోరుతూ జీటీఏ ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కాసం ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి మేరోజు బ్రహ్మాచారి, జిల్లా అధ్యక్షుడు పాశం కృష్ణమూర్తి పాల్గొన్నారు.